www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 27 మే 2023
5
ఏలూరు

నేడు ఏలూరులో ఎపి జెఎసి అమరావతి ప్రాంతీయ సభ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 27న శనివారం ఏలూరులో నిర్వహించే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్‌రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో సదస్సు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆందోళన ప్రారంభించాక పలు అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ, అన్ని సమస్యలు పరిష్కరించే వరకూ పోరుబాట సాగుతుందని స్పష్టం చేశారు. ఏలూరులో జరిగే ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులు వేలాదిగా హాజరై ఉద్యోగుల ఐక్యతను ప్రభుత్వానికి చాటాలన్నారు.

జెడ్‌పి ఛైర్మన్.. ఉన్నట్టా.. లేనట్టా..!

జిల్లాకు ప్రథమ పౌరుడు ఉన్నట్టా.. లేనట్టో తెలియక అంతా అయోమయం నెలకొంది. ఛైర్మన్ పదవికి కవురు శ్రీనివాస్ రాజీనామా చేసి రోజులు గడుస్తున్నా కొత్త ఛైర్మన్ ఎన్నికపై తాత్సారం ఎందుకు చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వైస్ ఛైర్మన్‌కు ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించాలనే నిబంధన సైతం అమలు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జెడ్‌పి ఛైర్మన్ ఎన్నిక అసలు జరుగుతుందా.. ఇన్‌ఛార్జిగా వైస్ ఛైర్మన్‌కు బాధ్యతలు ఇస్తారా అనేది తెలియని పరిస్థితి నెలకొంది. జెడ్‌పి ఛైర్మన్ ఎన్నిక తాత్సారం వెనుక కొంతమంది చక్రం తిప్పుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

- ఛైర్మన్ పదవికి 13 రోజుల క్రితమే కవురు రాజీనామా
- వైస్ ఛైర్మన్‌ను ఇన్‌ఛార్జిగా నియమిస్తారా, లేదా?
- ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చేవరకూ ఛైర్మన్ కుర్చీ ఖాళీయేనా
- బదిలీల నుంచి అన్ని ఫైళ్లపైనా ఛైర్మన్ సంతకాలు అవసరమే
- ఏం జరుగుతుందో జెడ్‌పిటిసిలకే తెలియని వైనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 48 మండలాలు, దాదాపు 900 వరకూ గ్రామాలు ఉన్నాయి. జిల్లాను ముందుండి నడిపించే జెడ్‌పి ఛైర్మన్ పదవి ఖాళీగా ఉండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం జెడ్‌పి ఛైర్మన్ రాజీనామా చేస్తే వైస్ ఛైర్మన్‌కు వెంటనే ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తారు. ఇక్కడ అటువంటి పరిస్థితి సైతం లేకుండా పోయింది. జెడ్‌పిలో ప్రతి ఫైల్‌పై ఛైర్మన్ సంతకం తప్పనిసరి. అలాంటి పదవికి సంబంధించి తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోంది. జెడ్‌పి ఛైర్మన్‌గా ఉన్న కవురు శ్రీనివాస్ స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. ఈ నెల 15న కవురు శ్రీనివాస్ ఎంఎల్‌సిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఆయన జెడ్‌పి ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఇది జరిగి దాదాపు 13 రోజులవుతోంది. నిబంధనల ప్రకారం జెడ్‌పి ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తే వైస్ ఛైర్మన్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించి ఫైళ్లపై ఆగకుండా ముందుకు నడిపిస్తారు. జెడ్‌పి వైస్ ఛైర్మన్లుగా తాళ్లపూడి జెడ్‌పిటిసి పోతిన శ్రీలేఖ, పెదవేగి జెడ్‌పిటిసి పెనుమాల విజయబాబు ఉన్నారు. నిబంధనల ప్రకారం వీరిలో ఒకరికి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటి వరకూ అది జరగలేదు. జెడ్‌పి ఛైర్మన్ పదవి ఖాళీగా ఉండటం నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నారు. ఛైర్మన్ అయినా ఉండాలి లేకపోతే స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ అయినా ఉండాలి తప్ప ఖాళీగా మాత్రం ఉండకూడదు. ఎందుకంటే జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు అనేకం ఉంటాయి. ఆ ఫైళ్లపై ఛైర్మన్ సంతకాలు కీలకం. ప్రస్తుతం బదిలీల వ్యవహారం జరుగుతోంది. బదిలీల ఫైళ్లపై ఛైర్మన్ సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఛైర్మన్ పదవికి సంబంధించి ఎన్నిక, నియామకంపై తాత్సారం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.

జెడ్‌పి ఛైర్మన్ ఎన్నిక జరిగేనా..?

జెడ్‌పి ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేసినప్పుడు ముందుగా వైస్ ఛైర్మన్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తారు. జిల్లాలో ఇప్పటి వరకూ అది జరగలేదు. తర్వాత ఎన్నికల కమిషన్ జెడ్‌పి ఛైర్మన్ పదవి ఖాళీగా ఉన్నట్లు తెలియపర్చాలి. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అప్పుడు జెడ్‌పి సమావేశం నిర్వహించి నిబంధనల ప్రకారం ఛైర్మన్ ఎన్నిక జరగాల్సి ఉంది. ప్రస్తుత ఛైర్మన్ రాజీనామా చేసి రోజులు గడిచిపోతున్నా ఏదీ నిబంధన ప్రకారం జరగని పరిస్థితి నెలకొంది. జిల్లా పరిషత్‌లో ఏం జరుగుతుందో జెడ్‌పిటిసిలకు సైతం తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలను సైతం పాత తేదీల్లో చూపిస్తూ ముందుకు సాగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలకు ప్రధాన కారణం జెడ్‌పి ఛైర్మన్ పదవి ఖాళీగా ఉండటమేనని చెప్పొచ్చు. జెడ్‌పి ఛైర్మన్ నియామకం, ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాకపోవడం వెనుక కొంతమంది వ్యూహాత్మకంగానే చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. తమ కనుసన్నల్లోనే అన్నీ జరగాలని ఆలోచనతో ఈ వ్యవహారం సాగుతున్నట్లు చర్చ సాగుతోంది. అసలు జెడ్‌పి ఛైర్మన్ నియామకం జరిగేనా అనే అనుమానాలు సైతం నెలకొన్నాయి. ఏదేమైనా జిల్లా ప్రథమ పౌరుని అంశంలో ప్రభుత్వ తీరు వివాదాస్పదంగా మారే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

నినదిస్తున్న కార్మికులు, నేతలు

సమస్యలు పరిష్కరించాలని ఇఎస్ఐ డిస్పెన్సరీ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇఎస్ఐ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు మెరుగైన ఆసుపత్రి సేవలు, మందులు, పెన్షన్లు, సిక్ వేతనాలు, నిరుద్యోగ భృతి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఇఎస్ఐ డిస్పెన్సరీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేపట్టిన ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ ఇఎస్ఐ పథకాన్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఇఎస్ఐ సొమ్ము రూ.లక్షా 20 వేలు కోట్లు రిజర్వు నిధులున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఏలూరులో 40 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి, నూజివీడు, జంగారెడ్డిగూడెం, ముదినేపల్లిలో ఇఎస్ఐ డిస్పెన్సరీలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో ఇఎస్ఐ 30 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, ఇఎస్ఐ ఆస్పత్రుల్లో ఆధునిక పరికరాలు, డాక్టర్లు, సిబ్బంది, మందులు వంటి సౌకర్యాలు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ ఇఎస్ఐ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులు రావడం లేదని, రెఫరల్ ఆసుపత్రులు రోగులను చేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సొంతంగా డబ్బు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.సాయిబాబు, కె.వెంకట్రావు, జె.గోపీకృష్ణ పాల్గొన్నారు.

అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పీడీకి ఎపి వ్యకాస వినతి

ప్రజాశక్తి - ఏలూరు

వినతి అందిస్తున్న నేతలు

ఉపాధి హామీలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మండల, దిగువస్థాయి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో డ్వామా పీడీ ఎ.రాముకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంతో ప్రతిష్టాత్మకమైందన్నారు. కోట్లాది మంది గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెడుతుందని, దానిలో నేడు అన్ని స్థాయిల్లో అవినీతి పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మండలస్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు అన్నిచోట్లా కూలీల నుండి డబ్బు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాలోని 27 మండలాల్లో పర్యటించిన సందర్భంలో కూలీల నుండి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. పెదవేగి, దెందులూరు, లింగపాలెం, చింతలపూడి, టి.నర్సాపురం మండలాల్లో స్వయంగా మండలస్థాయి అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కనుసన్నల్లోనే కూలీల నుండి డబ్బు వసూళ్ల దందా సాగుతుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులిస్తేనే మస్తర్లు వేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు కూలీలను వేధిస్తున్నారని తెలిపారు. ఒకపక్క కూలీలకు వేతనాలు సకాలంలో పడక నానావస్థలు పడుతుంటే మండల అధికారులు మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో అనేక సందర్భాల్లో ఇలాంటి అవినీతి ఎపిఒల విషయం గతంలో పని చేసిన పీడీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అయినా వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండానే గ్రామ వాలంటీర్ల చేత అటెండెన్స్ వేయించడం చట్ట విరుద్ధమన్నారు. ఎపిఒ సమక్షంలోనే ఇలాంటి ఘటనలు ఎదురవుతున్నాయని తెలిపారు. కూచింపూడి, నడిపల్లి, విజయరాయి గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవహార శైలి కూలీలను ఇబ్బంది పెడుతుందన్నారు. బుట్టాయగూడెం మండలంలో మర్లగూడెంలో ఒకపక్క యంత్రాలతో పనిచేస్తూ మరోపక్క ఉపాధి పని చూపించడం వల్ల కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కూలీలకు వేతనాలు రెండు నుండి నాలుగు వారాలు పడలేదని తెలిపారు. ఎక్కువ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మస్తర్ షీట్ల కోసం రూ.వంద నుంచి రూ.200 కూలీల నుండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై పీడీ ఎ.రాము స్పందిస్తూ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, సైట్ సూపర్‌వైజర్లపై తమ దృష్టికి వచ్చిన అంశాలపై దర్యాప్తు జరుపుతామని, వాస్తవమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు

మాట్లాడుతున్న డిఆర్‌ఒ మూర్తి

ఎస్‌ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

డిఆర్‌ఒ ఎవిఎన్‌ఎస్.మూర్తి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో జూన్ రెండో తేదీ నుంచి జరగనున్న ఎస్‌ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్‌ఎస్.మూర్తి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ ఛాంబర్‌లో శుక్రవారం ఎస్‌ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మూర్తి మాట్లాడుతూ ఎస్‌ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు జిల్లాలోని 48 పరీక్షా కేంద్రాల్లో జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 11,028 మంది విద్యార్థులు హాజరవుతారని, వీరిలో 6353 మంది బాలురు, 4675 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేశామని, వివిధ శాఖల అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్షా సెంటర్‌లోకి మొబైల్ ఫోన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. పరీక్షలు జరిగే సమయాల్లో కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు ఉంచాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. పరీక్ష హాలులో విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. పరీక్ష హాలులో ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం తదితరాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలోను, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయమూ లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపిఇపిడిసిఎల్ అధికారులను తెలిపారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులు డిఆర్‌ఒ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలు వద్ద ఒఆర్ఎస్ ప్యాకెట్లు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సమావేశంలో ట్రెయినీ కలెక్టర్ శ్రీపూజ, ఆర్మ్డ్ రిజర్వు డిఎస్‌పి కృష్ణంరాజు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ విభాగం అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్, రవాణా శాఖాధికారి శ్రీహరి, నగరపాలక సంస్థ ఎంహెచ్ఒ డాక్టర్ మాలతి పాల్గొన్నారు.

నూజివీడు విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణానికి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఆదర్శ బాబు, శివ శ్రీకర్, శివ అభిషేక్ అండర్-14 విభాగంలో బంగారు పతకాలు సాధించారు. విజేతలను సిఐ ఎంవివిఎస్‌ఎస్.మూర్తి అభినందించారు.

అపారిశుధ్యంపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పట్టణంలో అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్య పరిస్థితులపై సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాను ఆకస్మిక తనిఖీల ద్వారా పట్టణంలో పరిశీలిస్తే ప్రధాన రహదారుల వెంబడి డ్రెయినేజీలు పూడుకుపోయి, చెత్తాచెదారం పేరుకుపోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రెయినేజీల ప్రక్షాళనతోపాటు చెత్తాచెదారం తొలగించాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో వైస్ ఛైర్మన్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పేరుకుపోయిన నిమ్మ నిల్వలు చూపుతున్న నేతలు

నిమ్మకు కనీస ధర కల్పించాలి

ఎపి రైతుసంఘం ఆధ్వర్యాన నిమ్మ రైతులు ఆందోళన

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి నిమ్మకాయలకు గిట్టుబాటు ధర కల్పించి నిమ్మ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని నిమ్మకాయల మార్కెట్‌ను రైతుసంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. నిమ్మకాయలకు వస్తున్న ధరను రైతులను అడిగి తెలుసుకున్నారు. కిలో నిమ్మకాయలకు రూ.10 మాత్రమే ధర రావడంతో నష్టపోతున్నామని నిమ్మరైతు అబ్బూరి రత్తయ్య నాయకుల ముందు వాపోయాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కనీస ధర రాక నిమ్మ రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. కూలీ, రవాణా ఖర్చులు కూడా రాక నిమ్మ రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో అనేకచోట్ల నిమ్మ తోటలను రైతులు తొలగించారని చెప్పారు. మార్కెట్‌లో ధరలు ఇలానే కొనసాగితే నిమ్మ రైతులు మరింతగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిమ్మకాయలకు గిట్టుబాటు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, ఈడ్పుగంటి నాగార్జున, అబ్బూరి రత్తయ్య, అబ్బూరి శ్రీనివాసరావు, నిమ్మ రైతులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులు సర్పంచులే ఖర్చు చేయించాలి

ఏలూరు అర్బన్: జాతీయ ఉపాధి హామీ కింద వచ్చే కేంద్ర నిధులను ఉపాధి హామీ చట్టం-2006 ప్రకారం గ్రామ పంచాయతీలకు ఇచ్చి సర్పంచులచే ఖర్చు చేయించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి సర్పంచుల సంఘం, ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సదస్సు శుక్రవారం స్థానిక మినీ బైపాస్ రోడ్డులోని ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సుమారు రెండు సంవత్సరాల క్రితం ఎన్నికైన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం దారిమళ్లించిందని విమర్శించారు. పంచాయతీల నిధులను వెంటనే వెనక్కివ్వాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పంచాయతీల విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్రల జీతాలు సర్పంచులు ఎవరూ కట్టొద్దని, పాత పద్ధతిలోనే వాటిని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. సచివాలయాల పేరుతో ఎంఎల్ఎలకు ఇస్తున్న రూ.20 లక్షలు గ్రామ పంచాయతీలకే ఇచ్చి సర్పంచుల ద్వారానే అభివృద్ధి చేయాలన్నారు. సర్పంచులకు, ఎంపిటిసిలకు రూ.15 వేలు, ఎంపిపిలకు, జెడ్‌పటిసిలకు రూ.30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీముత్యాలరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా పాలడుగు లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు, నేతలు పిల్లి సత్తిరాజు, పగడాల రమేష్, గల్లా తిమోతి, వానపల్లి ముత్యాలరావు, చుక్కా ధనుంజయయాదవ్, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి : మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి, ఎంఎల్ఎ

ప్రభుత్వం చేపడుతున్న పథకాలతో విద్యా వ్యవస్థలో ఆశించిన మార్పు ప్రస్ఫుటంగా కన్పిస్తోందని, విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందనే జగనన్న ఆలోచనకు ఇది నిదర్శనమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో రూ.7.55 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని శుక్రవారం స్థానిక ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివద్ధికి ప్రతియేటా బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు సిఎం జగన్ కేటాయిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో విద్యా వ్యవస్థలో ఆశించిన మార్పు కన్పిస్తోందన్నారు. ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా మాట్లాడుతూ ఈ నెల 30న చింతలపూడిలో నిర్వహించనున్న జాబ్‌మేళాలో పాల్గొనేందుకు పాలిటెక్నిక్ ఫైనలియర్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో కళాశాల విద్య అభ్యసించిన వారికి స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరుస్తున్నామన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మంత్రి విశ్వరూప్, ఎంఎల్ఎ ఎలిజా, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.ఝాన్సీరాణి, మున్సిపల్ ఛైర్మన్ బత్తిన నాగలక్ష్మి, జెడ్‌పిటిసి బాబ్జి, ఎంపిపి జ్యోతి, మున్సిపల్ కమిషనర్ భవానిప్రసాద్, తహశీల్దార్ స్లీవ్ జోజి, ఎఎంసి ఛైర్‌పర్సన్ జానకీరెడ్డి, మహిళా శిశుసంక్షేమ రీజినల్ కోఆర్డినేటర్ సాయిబాల పద్మ, కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పే స్లిప్‌లు, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

ఎపి వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి

ప్రజాశక్తి - పెదవేగి

మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు పాత పద్ధతిలోనే సమ్మర్ అలవెన్స్, పే స్లిప్‌లు ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కూచింపూడి, రామసింగవరం, న్యాయంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రవి, రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తోందన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మెడికల్ కిట్లు, పనిముట్లు, మజ్జిగ, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించడం లేదన్నారు. రెండు పుటలా పని విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచి చట్టాన్ని కాపాడాలన్నారు. పనిచేస్తున్న క్రమంలో గ్రామాల్లో చెరువుల వద్ద ముళ్లపొదల్లో పని చేస్తున్న సందర్భంలో విషపు పురుగులు, తేళ్లు పాములు కరిచి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని వైద్యం, ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

నిర్వాసితుల మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

సిపిఎం నేతలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారం, పోడు భూములు పట్టాల సాధన కోసం జరిగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం.జీవరత్నం అన్నారు. మండలంలోని రెడ్డిగణపవరం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సిపిఎం సానుభూతిపరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వరదలు వచ్చేనాటికి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. వచ్చే నెల 20వ తేదీ నుంచి రంపచోడవరం ప్రాంతంలోని నాలుగు ముంపు మండలాలతోపాటు పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు కలుపుకుని అమరావతి వరకు మహాపాదయాత్ర సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వివరించారు. అటవీ భూములపై ఆధారపడి తరతరాలుగా ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులందరికీ అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం పట్టాలివ్వాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మంగరాజు, కోర్స జలపాలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి జాతీయ రహదారుల దిగ్బంధనం

ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో జాతీయ రహదారులను సైతం దిగ్బంధనం చేయడానికి వెనుకాడబోమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం ముందు మొత్తం 32 డిమాండ్లు పెట్టామని, మానవతా దృక్పథంతో పెద్దమనస్సు చేసుకుని సిఎం జగన్ ఆలోచించాలని కోరారు. సమితి రాష్ట్ర అధ్యక్షులు చినసుబ్బయ్య యాదవ్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు తానేటి చిన్న బుల్లియ్య, ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, నేతలు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : వ్యకాస

ప్రజాశక్తి - చింతలపూడి

పట్టణ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా ఇళ్ల స్థలాలు లేని పేదప్రజలకు నివాస స్థలాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ డిమాండ్ చేశారు. చింతలపూడి ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు లేని పేదలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి పట్టణ ప్రాంతంలో అనేక రకాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. రెవెన్యూ శాఖ పట్టించుకోవడం వ్యవహరిస్తోందని, వెంటనే వివిధ రకాల ప్రభుత్వ భూములు గుర్తించి నివాస స్థలం లేని పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌విఎస్.నారాయణ, ఎస్.సూర్యకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు టి.సత్యనారాయణ, మండల నాయకుడు డి.సత్తిబాబు పాల్గొన్నారు.

బంగారు నాణేల పంపిణీ

చాట్రాయి :తిరువూరు క్లస్టర్ చాట్రాయి బిఎంసి పరిధిలోని పాల ఉత్పత్తి దారులకు కృష్ణా మిల్క్ యూనియన్ కళ్యాణ మస్తు పథకం నిమిత్తం రూ.20 వేల విలువైన బంగారు నాణేల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పాలక వర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు, తిరువూరు పాల శీతల కేంద్రం మేనేజర్ టి.సాంబశివమూర్తి, పాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో డ్రై డే

ముదినేపల్లి :డ్రై డేలో భాగంగా శుక్రవారం ముదినేపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి టిసి.సారధి పర్యవేక్షణలో గ్రామంలోని వీధుల్లో చెత్తాచెదారం కార్మికులతో తొలగింపచేశారు. మురుగు ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎక్కడా రోడ్లపై చెత్తా చెదారాలు లేకుండా తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

వైసిపి మండల యూత్ అధ్యక్షులుగా సర్వేశ్వరరావు

టి.నరసాపురం :వైసిపి మండల యూత్ అధ్యక్షులుగా టి.నరసాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కన్నం సర్వేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు చేతుల మీదుగా ఆయనను సన్మానించారు.

జగనన్న ఇళ్లకు రుణాలు మంజూరు చేయాలి


మాట్లాడుతున్న వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన

ముసునూరు :వైసిపి అధికారంలోకొచ్చాక నిర్మించుకున్న ప్రతి ఇంటికి రుణం మంజూరు చేయాలని వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణి, ఎంపిపి రావుల కృష్ణకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ముసునూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో నిర్మించుకున్న ఇళ్లకు మట్టి తోలకాలకు అనుమతులు ఇవ్వాలని, తమ్మిలేరులో ఇసుక అనుమతులు కావాలని అధికారులను కోరారు. మండలంలోని 16 గ్రామాల్లో కలిపి 1070 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు రైతులకు రాయితీపై అందించే టార్పిన్లు, పవర్‌స్ప్రేయర్లు కావాలని వ్యవసాయాధికారిని కోరారు. హెల్త్ క్లినిక్ ద్వారా ఇంటింటికి వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. పది తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడంతో ఎంఇఒపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్, వైస్ ఎంపిపి-2 పాముల గంగాధరరావు, తహశీల్దార్ దాసరి సుధ, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ ఎక్కి కాంట్రాక్టు ఉద్యోగి నిరసన

ఏలూరు టౌన్ :నగరంలో మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగి దుప్పాడ సూరిబాబు శుక్రవారం రామచంద్రరావుపేటలోని మంచినీళ్ల ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపాడు. తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా ఎఇ వేధిస్తున్నాడంటూ నిరసన తెలిపాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెండో పట్టణ పోలీసులు వాటర్ ట్యాంకుపై నుంచి బాధితుడిని కిందకు దింపారు. కౌన్సెలింగ్ ఇచ్చి పోలీస్‌స్టేషన్ కి తరలించారు.

31న రిలే నిరాహార దీక్ష

పోలవరం : ఈ నెల 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పోలవరం మండల అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ఈ నెల 31వ తేదీన పోలవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

బలివేలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ముసునూరు :మండలంలలోని బలివే గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహాన్నిటిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ రెండు రూపాయిలకే కిలో బియ్యం, పేదలకు, రైతులకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టి రామారావుకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని గంగాధరరావు, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, టిడిపి మండల అధ్యక్షులు దేవినేని ఢలరామ్, చిన్నం శ్రీనివాసరావు, కాట్రు రామస్వామి పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మండవల్లి : మండలంలోని అయ్యవారి రుద్రవరానికి చెందిన కుంచె ఆంజనేయులు బీమా పొంది సహజ మరణం చెందడంతో బీమా ద్వారా వచ్చిన చెక్కును మృతుని కుటుంబసభ్యులకు సర్పంచి బోనం శేషగిరి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అటల్ పెన్షన్ యోజన పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.

'వాలంటీర్లు సంక్షేమ సారధులు'

టి.నరసాపురం : వాలంటీర్లు సంక్షేమ రథ సారధులని ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.లక్ష్మి అధ్యక్షతన శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలరాజు హాజరై మాట్లాడారు.

జీలుగుమిల్లి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మండలంలోని సేవా వజ్ర,సేవా రత్న అవార్డులు పొందిన వాలంటీర్లను సన్మానించారు.

మహానాడు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - చింతలపూడి

రాజమహేంద్రవరంలో 27, 28 తేదీల్లో జరగబోయే మహానాడును విజయవంతం చేయాలని చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు, బిసి సాధికారి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని షాదిఖానాలో లింగపాలెం మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మహానాడు సమాయత్త సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

కైకలూరు : స్థానిక మాగంటి నివాసంలో పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ మహానాడును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

చాట్రాయి : విద్యుదాఘాతంతో కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నంపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్నంపేట గ్రామానికి చెందిన వేముల పుల్లయ్య వద్ద అదే గ్రామానికి చెందిన కొమ్ము ఆనందరావు నెల జీతానికి పని చేస్తున్నాడు. ఏలూరు పట్టణానికి చెందిన దేసు ఉమామహేశ్వరరావుకు చెందిన పామాయిల్ తోటను వేముల పుల్లయ్య కౌలుకు తీసుకుని పామాయిల్ సాగు చేస్తున్నారు. పుల్లయ్య వద్ద నెల జీతానికి పనిచేస్తున్న కొమ్ము ఆనందరావు యధావిధిగా శుక్రవారం మధ్యాహ్నం పామాయిల్ తోటలో నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. తోట చుట్టూ ఫెన్సింగ్‌కు విద్యుత్ వైర్లు ఆనుకుని ఉన్నాయి. ఇది గమనించని ఆనందరావు ఫెన్సింగ్ దాటుతుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతిని కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి ఎస్ఐ జివికె.వెంకటేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతలపూడి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దర్భగూడెంలో తాటాకిల్లు దగ్ధం

జీలుగుమిల్లి :అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైన ఘటన దర్భగూడెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిలక మేరీ తన ముగ్గురు కుమార్తెలతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా గురువారం అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తూ ఇంటికి నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి. ఇంట్లోనివారు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై బయటకు వచ్చేశారు. మంటల్లో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. కట్టుబట్టలతో రోడ్డు మీదకు వచ్చిన బాధితులు బోరున విలపిస్తున్నారు. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, తన భర్త వెంకటేష్ మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని మేరీ ఆరోపిస్తోంది. బాధిత కుటుంబాన్ని సర్పంచి సున్నం ఉషారాణి, ఎంపిటిసి సభ్యులు సున్నం సురేష్, కంచర్ల సుధారాణి పరామర్శించారు. రెవెన్యూ వారి సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు, కొంత నగదు అందించారు.

ఆటో, కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

ముదినేపల్లి :కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి గాయాలపాలైన ఘటన మండలంలోని శ్రీహరిపురం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముదినేపల్లి నుంచి సింగరాయపాలెం వైపు వెళ్తున్న కారు, సింగరాయపాలెం నుంచి ముదినేపల్లి వస్తున్న ఆటో శ్రీహరిరంలోని స్తంభం చెరువు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో మండలంలోని కాకరవాడకు చెందిన ఆటో డ్రైవర్ పడమటి వీరనూ తనవరప్రసాద్ గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108లో గుడివాడలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పలుచోట్ల ఈదురుగాలులు, వర్షం

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు దశలవారీగా కొనసాగిన ఈదురుగాలులు, వానలతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో రోడ్డు పక్కన ఉన్న పెద్ద చెట్లు రోడ్లపై కూలడంతో ట్రాఫిక్‌కు అంతరాయాలు చోటు చేసుకున్నాయి. పాక్షికంగా వాహనాల రవాణాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రోడ్ల పక్కన ఉన్న అనధికార పాకలు పైకప్పులు, రేకులు షెడ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఈదురుగాలులు, వానల వల్ల మండలంలోని భీమడోలు, ఎం.నాగులపల్లి, దుద్దేపూడి, కోడూరుపాడు గ్రామాల్లో గల విద్యుత్ లైన్‌పై చెట్లు కూలడంతో 20 వరకు విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయని, ఒక కిలోమీటర్ పొడవునా కండక్టర్లు పాడయ్యాయని ట్రాన్స్-కో భీమడోలు ఎడిఇ గోపాలకృష్ణ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని శుక్రవారం సాయంత్రానికి మరమ్మతులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. భీమడోలులోని రైల్వే గేట్, పాత ఆంధ్రా బ్యాంకు వద్ద ఉన్న పెద్ద చెట్లు రోడ్లపై కూలడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని భీమడోలు సర్పంచి పి.సునీత మాన్‌సింగ్ తెలిపారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో కూలిన చెట్లు తొలగింపు, వాటిని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించడం వంటి కార్యక్రమాలను చేపట్టి రవాణా సౌకర్యాలను పునరుద్ధరించామని సర్పంచి తెలిపారు. కురెళ్లగూడెంతో పాటు ఇతర గ్రామాల్లో ఇదే పరిస్థితి కొనసాగిందని భీమడోలు సర్పంచి తెలిపారు. పదుల సంఖ్యలో అనధికార కట్టడాలు పైకప్పులు కూలిన నేపథ్యంలో వాటి వివరాలు నమోదు చేశామని భీమడోలు తహశీల్దార్ షేక్ షంషుద్దీన్ తెలిపారు.

పోలవరం : పోలవరంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. కల్లాల్లో, పంట పొలాల్లో ఆరబెట్టిన పంటను రైతులు బరకాలు కప్పి ఒబ్బిడి చేసుకున్నారు.

ముదినేపల్లి :మండుటెండలతో గత 20 రోజులుగా అల్లాడుతున్నా మండల ప్రజానీకానికి శుక్రవారం వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో ఉపశమనం చెందారు. ఉదయం చిరుజల్లులు పడ్డాయి. మధ్నాహ్నానికి ఆకాశం మేఘవృతమై చల్లబడి చల్లని గాలులు వీచాయి. మండలంలో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు, వడగాల్పులు, ఉక్కపోతలతో తీవ్ర ఇబ్బందులు పడ్డ మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్‌లు ఇవ్వాలి : వ్యకాస

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఉపాధి హామీ కార్మికులకు పే స్లిప్‌లు ఇవ్వాలని, పనుల్లో అక్రమ మస్తర్లు వేసి అవినీతికి పాల్పడుతున్న నాగులగూడెం ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం.జీవరత్నం అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, పి.రామకృష్ణ పాల్గొని ఉపాధి హామీ సమస్యలపై గ్రామాల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో ముత్యాలమ్మ, తుమ్మల సత్యనారాయణ, రాజమండ్రి దానియేలు, గుడెల్లి వెంకట్రావు, అందుగుల ప్రభాకరరావు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యులు పి.వీరబాబు కోరారు. ఆగిరిపల్లి రైతుభరోసా కేంద్రంలో జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలను రాయితీపై రైతులకు అందించారు.

CHANGE OF NAME

I, KOYYANA DURGA, W/O. KOYYANA NAGESWARA RAO, D.NO. 15-3-6/269, WARD:22, KOTHA COLONY, NARASAPURAM-534275, W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM KOYYANI DURGA (OLD NAME) TO KOYYANA DURGA (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRE-SPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME KOYYANA DURGA

CHANGE OF NAME

I, KOYYANA NAGESWARA RAO, S/O. KOYYANA SURYANARAYANA, D.NO. 15-3-8, NTR COLONY, ROYPETA, NARASAPURAM-534275, W.G..DT. A.P. I HAVE CHANGED MY NAME FROM KOYYANI NAGESWARA RAO (OLD NAME) TO KOYYANA NAGESWARA RAO (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRE-SPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME KOYYANA NAGESWARA RAO

CHANGE OF NAME

West Godavari District, Bhimavaram Mandal, Gollavanithippa Post, Geddam Santha Kumari, D/o. Yesupadam, W/o. Yesupadam, Aadhar Cards & All Government Card Name **YESUPADAM** but only Passport my Father Name First Ward Rang Mistake Y Place **ESUPADAM** Please Correction to the any Passport Names any Father of my Husband first ward of name.

GEDDAM SANTHA KUMARI
W/o. Yesupadam, Gollavanithippa,
Bhimavaram, W.G.Dist.,
Cell: 94900 99187

పేరు మార్పు

ప॥గో॥జిల్లా, భీమవరం మండలం, గొల్లవానితిప్ప గ్రామ కాపురస్తులు గెడ్డం శాంత కుమారి, తండ్రి: ఏసుపాదం మరియు భర్త: ఏసుపాదం అని నా పాస్‌పోర్టులో నా తండ్రి పేరు మరియు నాభర్త పేరు **YESUPADAM** కి బదులుగా **ESUPADAM** గా వచ్చినది. నా ఆధార్ కార్డులోని అన్నింటిలోను **YESUPADAM** అని ఉన్నది. కావున నా పాస్‌పోర్టులోని, నాతండ్రి పేరు మరియు నా భర్త పేరు మొదటి అక్షరం మార్చవలసినదిగా కోరుచున్నాను.

గెడ్డం శాంత కుమారి
భర్త: ఏసుపాదం, గొల్లవానితిప్ప పోస్టు,
భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 94900 99187

ప్రకటన

మహారాజశ్రీ నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఓ.ఎస్.నెం. 111/2014

బిట్వీన్:
తలారి ఏసోబు మరియొక్కరు ...వాద్దు
అండ్
తలారి విజయ బాబు మరియు 26గురు ...ప్రతివాదులు

9వ ప్రతివాది:
కొరివి చిన్ని, తండ్రి: లేటు తలారి దేవానందం, భర్త: సెల్వరాజు, సా॥అడవినెక్కలం గొల్లగూడెం, ఆగిరిపల్లి మండలం, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు గల 9వ ప్రతివాతి అయిన కొరివి చిన్నకి శ్రీ కోర్టు వారు దావా సమన్లు ఎన్నిమార్లు బేటాలు కట్టిన తీసుకొనకుండా కాలయాపన చేస్తూ నిరాకరించినందున **ది.26-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు గాని మీ తరుపు ప్లీడరు గారు గాని హాజరు కావలసినదిగా ఈ పేపరు ద్వారా తెలియజేయడమైనది.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు

పులపాక వీరరాఘవులు
న్యాయవాది, నూజివీడు.

In The Court Of The Hon'ble Principle District Judge Court :: Eluru :: W.G.Dt.
I.A.No. /2023, D.O.P.No. 66/2022

Between:
Pedapati Anusha Madhavi ...Petitioner
VS
Pedapati Pradeep Sanjeev Manikumar ...Respondent

STEPS PETITION FOLED BEHALF OF THE PETITIONER UNDER ORDER-5 RULE 20 OF CPC

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. Pedapati Pradeep Sanjeev Manikumar, S/o. Manikyam, Age 27 Yrs, D.No. 35-46-11, Gandham Vari Street, Church Raod, Tanuku, W.G.Dist., అను వారికి నోటీసులు అమలుకొరకు **ది. 20-06-2023 వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినదిగా తెలియజేయడమైనది.** లేని ఎడల వారి పరోక్షమున సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Adjournment Date : 20-06-2023

BADDI VARAHALA RAO
Eluru, Advocate, Eluru.
26-5-23. Cell: 94406 53935

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 350/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
తోలేటి భవాని అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: తోలేటి భవాని, భర్త: పాండురంగారావు, డో.నెం. 22-5, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల అశ్వని కుమార్, తండ్రి: భాస్కరరావు, డో.నెం. 22-5-8, 19వ బ్లాక్, బంగారు వారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 328/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
తోలేటి వెంకట కృష్ణారావు అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: తోలేటి వెంకటకృష్ణారావు, తండ్రి: నాగరాజు, డో.నెం. 2-30, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: కట్టా మురళి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

బాలుర వసతి గృహం తనిఖీ

ఏలూరు అర్బన్ :జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి స్థానిక శనివారపు పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం తనిఖీ చేశారు.

సినిమా షూటింగ్ సందడి

టి.నరసాపురం :మండలంలోని మక్కినవారిగూడెం, బండివారిగూడెం, లంకాలపల్లి, కృష్ణాపురం పలు గ్రామాల్లో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. గ్రామీణ నేపథ్యంలో సాగే నేపథ్యంలో వీర ప్రతాప్ 1940 సినిమా షూటింగ్ నిర్వహించినట్లు చిత్ర దర్శకుడు వేల్పుల నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. వారం రోజులుగా మండలంలో సినిమా షూటింగ్ గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాడి రైతుల అభ్యున్నతికి కృషి

ఆగిరిపల్లి : పాడిరైతుల అభ్యున్నతికి కృష్ణా మిల్క్ యూనియన్ ఎల్లప్పుడూ పాటుపడుతుందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ ఆంజనేయులు అన్నారు. పాడిరైతుల సంక్షేమం మన మతం-అలుపెరగని సేవ మన అభిమతం కార్యక్రమంలో భాగంగా ఆయన గన్నవరం క్లస్టర్ పరిధిలోని నరశింగపాలెం, అమ్మవారిగూడెం పాలకేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాడిరైతులను ఆయన సన్మానించారు.

విద్యార్థులకు క్రాఫ్ట్ పోటీలు

నిడమర్రు : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం బాల బాలికలకు క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 35 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకూరి మణికంఠ హాజరయ్యారు.

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 326/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
పజ్జూరి పద్మ అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: పజ్జూరి పద్మ, భర్త: రమేష్, డో.నెం. 4-85, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల సావిత్రి, భర్త: లక్ష్మన్, డో.నెం. 4-115, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 324/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
మెట్ల సరస్వతి అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: మెట్ల సరస్వతి, భర్త: కృష్ణమూర్తి, డో.నెం. 4-157, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల వర్ధనరావు, తండ్రి: చిరంజీవి, డో.నెం. 4-105, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 354/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
మిద్దె స్వర్ణలీల అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: మిద్దె స్వర్ణలీల, భర్త: సుబ్బయ్య, డో.నెం. 22-7, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల శ్రీనివాసు, తండ్రి: భాస్కరరావు, డో.నెం. 22-5-8, 19వ బ్లాక్, బంగారు వారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

సొసైటీల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని కొత్త పట్టిసీమ, కృష్ణారావుపేట సొసైటీలో సొసైటీ ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి ఆర్.గంగాధరరావు శుక్రవారం తనిఖీ చేశారు. క్షుణ్ణంగా పరిశీలించి సొసైటీ సెక్రటరీలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

నెక్లెస్ బండ పరిశీలన

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని పాత పోలవరం గ్రామం నుంచి ఎడ్లగూడెం గ్రామం వరకు ఉన్న నెక్లెస్ బండను తహశీల్దార్ సుమతి శుక్రవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

లోకేష్‌ను కలిసిన కొడాలి బ్రదర్స్

ముదినేపల్లి :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి కైకలూరు నియోజకవర్గ యువనాయకులు కొడాలి వినోద్ బ్రదర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు కొడాలి బ్రదర్స్ బైబిల్‌ను బహుకరించారు.

ప్రకటన

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 352/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
కట్టా పద్మావతి అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: కట్టా పద్మావతి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: కట్టా మురళి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
25-5-23. ఫోన్: 08814-274628

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం గ్రామస్తులు (లేటు) **మేడిచర్ల సత్యనారాయణ గారి కుమారుడు శ్రీధర్** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు అయిన మేడిచర్ల శ్రీధర్ మరియు వారి సోదరులు మరియు వారి తల్లి గారైన వెంకట నాగరత్నం గార్లు ది.17-05-2017 సం॥రం తేదీన మేడిచర్ల బాలాకుమారి వగైరాల ద్వారా తాడేపల్లిగూడెం పట్టణంలో **కొత్త సర్వే నెం. 16/6లో 407 చ॥గ॥ స్థలంలో గల ఆర్.సి.సి. బిల్డింగులో వారికి గల 1/2 వంతు అనిర్ధిష్ట జాయింటు హక్కుని రిజిష్టర్డు హక్కు విడుదల దస్తావేజు నెం. 3214/2017**గా తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందియున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు నా క్లయింటు వద్దయుండి వుండి, ది.12-05-2023 సం॥రం తేదీన నా క్లయింటు వారి సోదరులు కలసి తమ తండ్రి గారి సంవత్సరీకమునకు తాడేపల్లిగూడెం రాగా, అదే రోజు సాయంత్రం 5 గం॥లకు నా క్లయింటు తన వద్ద గల ఒరిజినల్ దస్తావేజుని జిరాక్సు తీయించు నిమిత్తం బస్టాండు వద్ద గల జిరాక్సు సెంటరుకు వచ్చి జిరాక్సు తీసుకున్న దరిమిలా తిరిగి వచ్చు సమయంలో పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు దారిలో పడిపోయినది. ఎంత వెతికినను ఎక్కడా ఈరోజు వరకూ కనిపించిలేదు. కావున పైన తెలిపిన నా క్లయింటు యొక్క ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల వెంటనే ఈ క్రింది అడ్రసుకి అందజేయగలరు.

కుసులూరి శివరామకృష్ణ
అడ్వకేట్, ప్లాట్ నెం.304, తిరుమల నివాస్,
వెంకటేశ్వర స్వామి గుడి వెనుక,
తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.
సెల్: 99490 76266

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ప॥గో॥జిల్లా :: ఏలూరు
ఇ.పి.నెం. 13/2021
ఇన్
ఓ.ఎస్.నెం. 352/2017

బిట్వీన్:
తోట నాగవెంకట సురేష్ నాయుడు ...డి. హెచ్. ఆర్
అండ్
వెన్నవల్లి పత్మ మరియు ఒకరు ...జె. డి. ఆర్స్

పై నెంబరు ఇ.పి.గ్రంధములో డిక్రీ బాకీ రాబట్టుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు నిర్ణయించినారు. వేలం తేదీ **ది.13-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును.** కాబట్టి వేలంలో పాల్గొనవల్సిన వారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా, పెద్దవేగి మండలం, రామశింగవరం విలేజ్ మరియు పంచాయితీ పరిధిలోని జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 170/3రులో య.2-92ట్లులలో మధ్యన య.0-06 సెంట్లు అనగా చ॥గ॥ 290.4.0లు స్థలం ఇందుల ఆర్.సి.సి. డాబా బిల్డింగునకు హద్దులు: ***తూర్పు:*** 4 గజముల వెడల్పు గల దారి. ***దక్షిణం:*** కొమ్మిలి రాంబాబు గారు క్రయము పొందిన భూమి. ***పడమర:*** తమ్మిశెట్టి శ్రీనివాస్ గారి భూమి. ***ఉత్తరం:*** అడపా రాంబాబు గారు క్రయము పొందిన భూమి.

ఈ హద్దుల మధ్య య.0-06 సెంట్లు భూమికి సరియగు చ॥గ॥ 290.4.0లు స్థలం యందుల ఆర్.సి.సి.డాబా బిల్డింగు యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా.

డి. హెచ్. ఆర్. విలువ : రూ.08,00,000/-
అమీనా విలువ : రూ.14,11,240/-
వేలం తేదీ : ది.13-06-2023

మాగంటి లక్ష్మణ్ కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 98852 79889